RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

బూర నగేష్ గౌడ్
ఎడిటర్


మండలాలవారీగా
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత
ఐడి కార్డు, ట్యాగ్, లోగో, వెహికల్ స్టిక్కర్స్ ఇవ్వబడును
ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు
94419 74025
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

www.nityamnigha.com
RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

NITYAM NIGHA TELUGU DAILY
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

Published From : Warangal
Circulated at : Telangana All Districts



వరంగల్ | సంపుటి 2 | సంచిక 117 | ఎడిటర్ - బూర నగేష్ గౌడ్ | శనివారం | 31.10.2026 | పేజీలు : 8

ధనవంతుల జోన్‌లో నీటి కరువు..

- మంజీరా, సింగూరు డ్రై.. హైదరాబాద్‌కు తాగునీటి ముప్పు
- ఐటీ కారిడార్‌లో 80 శాతం నీటి సమస్య!
- గోదావరి, కృష్ణాల నుంచి అదనపు జలాల తరలింపు
- సరఫరా నిర్వహణే జలమండలికి అసలు పరీక్ష



నిత్యం నిఘా, హైదరాబాద్ : భాగ్యనగర వాసులకు రాబోయే వేసవి కాలం నీటి సవాలుగా మారనుంది. మంజీరా, సింగూరు ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు అడుగంటిపోవడంతో జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఎనిమిది నెలల పాటు సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఉంటాయని జలమండలి హెచ్చరించింది. భూగర్భ జలమట్టాలు క్షీణించడం మరియు జనాభా నిరంతరం పెరగడం వల్ల నగరంలో రోజువారీ నీటి సరఫరాలో 100 మిలియన్ గ్యాలన్ల లోటు ఏర్పడ నుంది. తాజా అంచనాల ప్రకారం నగరంలోని ఏడు నియోజకవర్గాలపై ఈ సంక్షోభ ప్రభావం బలంగా ఉంటుంది. ముఖ్యంగా ఐటీ హబ్‌గా ఉన్న శేరిలిం గంపల్లి పరిధిలో 80 శాతం వరకు నీటి సమస్య తలెత్తవచ్చని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు నుంచి నార్సింగి ప్రాంతాల మధ్య ఉన్న 3 లక్షల కనెక్షన్ల పరిధిలో రోజూవారీ పనులు, వ్యాపారాలు, పారిశుద్ధ్యంపై ఈ కొరత ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. నీటి లోటును వీలైనంత వరకు భర్తీ చేసేందుకు జలమండలి ఎమర్జెన్సీ ప్లాన్ రూపొందిస్తోంది. గోదావరి నుంచి 100 మిలియన్ గ్యాలన్లు, కృష్ణా నుంచి 10-15 మిలియన్ గ్యాలన్లు, ఉస్మానసాగర్ నుంచి 5 మిలియన్ గ్యాలన్ల నీటిని నగరానికి తరలించేం దుకు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ, ఇది సంపూర్ణ పరిష్కారం కాదని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మొత్తం కొరతలో గరిష్టంగా 60 శాతం మాత్రమే భర్తీ చేయగలమని స్పష్టం చేశారు.వచ్చే ఎనిమిది నెలల కాలంలో అందుబా టులో ఉన్న నీటిని ప్రాధాన్యతల ప్రకారం ఎలా పంపిణీ చేస్తారనేది కీలకంగా మారింది. వాటర్ ట్యాంకర్ల నిర్వహణ మరియు ప్రభావిత ప్రాంతాలకు సమానంగా సరఫరా చేయడంపై అధికారుల ప్రణాళికలు ఏ మేరకు పనిచే స్తాయో వేచి చూడాలి. ఈలోగా ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరం.

శేరిలింగంపల్లికే పెద్ద దెబ్బ!

హైదరాబాద్‌లో భారీ వర్షం జలమయమైన రోడ్లు..



- నెల రోజుల ఉక్కపోతకు తెర.. ఉపశమనం పొందిన నగరవాసులు
- కుండపోత వర్షంతో స్తంభించిన జనజీవనం
- ఐటీ కారిడార్ సహా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్
- శివారు ప్రాంతాలకూ విస్తరించిన వాన

» 2

అధికారులు ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు..

మానవ వనరుల సంస్థ వేడుకల్లో డిప్యూటీ సీఎం పిలుపు



- 2047 నాటికి భవిష్యత్తు తెలంగాణ ప్రణాళిక
- గ్రామీణ ప్రాంతాలకూ సాంకేతిక, ఆర్థిక అభివృద్ధి
- జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలన

» 2

బియ్యం ధరలకు చెక్..

హైదరాబాద్ వ్యాప్తంగా దాడులు!

- వినియోగదారులపై భారం పడకుండా సన్నబియ్యం పంపిణీ
- ప్రధాన వ్యాపార కేంద్రాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు
- రేషన్ సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మార్కెట్ యంత్రాంగానికి మంత్రి దిశా నిర్దేశం



వివరాలు 2 లో

ఉమ్మడి పాలమూరును కరువు ప్రాంతంగా ప్రకటించాలి : శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్

- 15 మండలాలను ఎందుకు మినహా-యించారు?
- నీటి ఎద్దడితో పశువుల విక్రయాలు.. ఎల్‌నినోపై ప్రభుత్వం విఫలం
- శ్రీశైలం నీళ్లన్నీ ఎటుపోయాయి?
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి



» 2

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బరిలో ఆకాశ్ కొల్లూరు..

- తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిగా సీనియర్ పాత్రికేయుడు
- ఎన్నికల పరిశీలకుడిగా డాక్టర్ చిట్నేని రఘు
- పట్టభద్రుల ఓటర్లే లక్ష్యంగా ముందడుగు
- ఎమ్మెల్సీ పోరులో మరో ఆసక్తికర పరిణామం



» 2



మేడిగడ్డ జలాలను సద్వినియోగం చేయడంలో ప్రభుత్వం విఫలం! : పాడి కౌశిక్‌రెడ్డి

- బీఆర్ఎస్ డిమాండ్.. పంట పొలాలకు తక్షణమే నీటి సరఫరా
- రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం
- హైదరాబాద్‌లో నీటి కష్టాలు.. ధరల భారం
- కాళేశ్వరంపై నిందలు ఆపి సమాధానం చెప్పాలి

» 2

బీజేపీ 'మహా పాదయాత్ర'కు వేళాయె..

అమిత్ షా రాకతో శ్రేణుల్లో ఉత్సాహం!

- 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం' నినాదంతో కదం తొక్కనున్న కమలనాథులు
- సమష్టిగా పనిచేయాలని ఎన్. రామచందర్ రావు పిలుపు
- హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు
- క్షేత్రస్థాయిలో ప్రజా మద్దతు కూడగట్టడమే లక్ష్యం



నిత్యం నిఘా, హైదరాబాద్ : 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం – అరాచకాన్ని అంతమొందిద్దాం' అనే ప్రధాన నినాదంతో బీజేపీ చేపట్టబోయే 'మహా పాద యాత్ర'కు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ భారీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేసేందుకు సికింద్రాబాద్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు మాట్లాడారు. ప్రజాస్వామ్య పరి రక్షణతో పాటు అరాచక శక్తులను అడ్డుకోవడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ మని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, శ్రేణులు క్షేత్రస్థాయిలో సమష్టిగా, ఐక్యంగా కృషి చేయాలని పిలు పునిచ్చారు. ఈ కీలక సన్నాహక భేటీకి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర సహ సంస్థాగత ప్రధాన కార్యదర్శి దశరథ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావుతో పాటు పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. పాదయాత్ర నిర్వహణ బాధ్యతలు, రూట్ మ్యాప్, వివిధ కమిటీల ఏర్పాటు మరియు జిల్లాల వారీగా నాయకులకు అప్పగించాల్సిన బాధ్యతలపై సమగ్రంగా చర్చించారు. పాదయాత్ర ఉద్దేశాన్ని, ప్రజాస్వామ్య రక్షణ ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, వారి నుంచి విశేష మద్దతు కూడగట్టాలని పార్టీ నిర్ణయించింది. రాష్ట్ర, జిల్లా స్థాయి నేతల సమన్వయంతో క్షేత్రస్థాయి వరకు పాదయాత్ర సందేశాన్ని తీసుకెళ్లేలా కార్యాచ రణ సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

హైదరాబాద్‌లో భారీ వర్షం జలమయమైన రోడ్లు..

మొదటిపేజీ తరువాయి.. దాదాపు నెల రోజులుగా ఎండలు, తీవ్ర ఉక్కపోతతో అల్లాడి పోతున్న హైదరాబాద్ ప్రజలకు శుక్రవారం కురిసిన వర్షం కాస్త ఊరటనిచ్చింది. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి, ఆకాశం మేఘావృతమైంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం నగరాన్ని పలకరించడంతో ప్రజలు భానుడి వేడి నుంచి ఉపశమనం పొందారు. సుమారు గంట పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన ధాటికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అకస్మాత్తుగా కురిసిన ఈ భారీ వర్షంతో పలు ప్రాంతాల్లో సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఈ భారీ వర్షం కారణంగా నగరంలోని ప్రధాన వ్యాపార, ఐటీ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మాదాపూర్, హైటెక్ సిటీ, కేపీహెచ్‌బీలతో పాటు కోఠి, అబిడ్స్, నాంపల్లి, హిమాయత్‌నగర్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, తార్నాక ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయి కిలోమీటర్ల మేర వాహనాలు వేచి ఉండాల్సి వచ్చింది. వర్ష ప్రభావం కేవలం నగర కేంద్రానికే పరిమితం కాకుండా శివారు ప్రాంతాలకూ విస్తరించింది. కుకట్‌పల్లి, మూసాపేట, మణికొండ, షేక్‌పేట్, పటాన్‌చెరు, అమీన్‌పూర్, జీహెచ్ఈఎల్, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లోనూ వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా రహదారులపైకి నీరు చేరడంతో నగర రవాణా వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బరిలో ఆకాశ్ కొల్లూరు..

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి తెలంగాణ రక్షణ సేన తమ అభ్యర్థిని ఖరారు చేసింది. సీనియర్ పాత్రికేయుడు ఆకాశ్ కొల్లూరును పార్టీ తరపున పోటీలో నిలబెడుతున్నట్లు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో రాబోయే పట్టభద్రుల ఎన్నికల సమరానికి తెలంగాణ రక్షణ సేన శ్రీకారం చుట్టింది. పార్టీ అభ్యర్థి ప్రకటనతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడిగా, సమన్వయకర్తగా పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ చిట్నేని రఘును నియమించారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం సాధించడం ఆయన ప్రధాన బాధ్యతలుగా ఉండనున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పరిధిలోని పట్టభద్రుల ఓటర్లను నేరుగా కలవడం, వారి సమస్యలను తెలుసుకోవడంపై తెలంగాణ రక్షణ సేన దృష్టి సారించింది. అభ్యర్థి ఎంపిక పూర్తవ్వడంతో ప్రచార వ్యూహాలు, కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని పార్టీ భావిస్తోంది. ఆకాశ్ కొల్లూరు అభ్యర్థిత్వం, చిట్నేని రఘు నియామకాలతో తెలంగాణ రక్షణ సేన ఎన్నికల ఏర్పాట్లను వ్యవస్థీకృతం చేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ తరపున అభ్యర్థిని ముందుగానే ప్రకటించడం ద్వారా ఎన్నికల బరిలో తెలంగాణ రక్షణ సేన తన ఉనికిని బలంగా చాటుకుంది.

ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- మంత్రి పొంగులేటి



నిత్యం నిఘా, ఏదులాపురం, అక్టోబర్ 30 : పాలేరు నియోజకవర్గ పరిధిలో కొత్తగా ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. శుక్రవారం ఆరో వార్డు సింగరేణి కాలనీలో రూ.4.96 కోట్లతో చేపట్టనున్న అంతర్గత సిమెంటు రహదారుల నిర్మాణ పనులకు, ఎనిమిదో వార్డు కోట నారాయణపురం నుంచి కోదాడ రహదారిని కలుపుతూ నిర్మించనున్న రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, మాజీ శాసనమండలి సభ్యుడు బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటికే వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. పట్టణంలో రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు మరో రూ.100 కోట్లను కేటాయించేలా కృషి చేస్తానని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రాధాన్య క్రమంలో పనులు చేపట్టి పట్టణంలోని అన్ని వార్డులకు అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది లక్షల ఇళ్ల కోసం రూ.40 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో పేదలు పనిచేస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే లక్ష ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన పేదలు ఇంకా ఉంటే వారికి మూడు, నాలుగో విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా అర్హులైన వారందరికీ ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాల ప్రయోజనాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలోనూ అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్ నాయక్, పలువురు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. సింగరేణి కాలనీ, కోట నారాయణపురం ప్రాంతాల్లో చేపట్టనున్న రహదారి పనులతో స్థానికులకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

అధికారులు ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు..

మానవ వనరుల సంస్థ వేడుకల్లో డిప్యూటీ సీఎం పిలుపు

మొదటిపేజీ తరువాయి.. ప్రభుత్వ సేవల కోసం సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, సాంకేతికతను సమర్థంగా వాడుతూ వేగంగా సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు స్పష్టం చేశారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ 50 ఏళ్ల వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత అధికారి ఎస్.ఆర్. శంకరన్ చూపిన నిస్వార్థ ప్రజాసేవ మార్గాన్ని అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. 2047 నాటికి తెలంగాణను 3 లక్షల కోట్ల డాలర్ల భారీ ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణల సమన్వయంతోనే సుస్థిర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. రైతు కుటుంబాలకు సమగ్ర భద్రతతో పాటు పేదల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని వివరించారు. హైదరాబాద్‌కే పరిమితమైన సాంకేతిక, ఆర్థిక అవకాశాలను ద్వితీయ శ్రేణి పట్టణాలు, పల్లెలకు విస్తరింపజేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ వ్యాపార, ఆర్థిక కార్యకలాపాలు పెరిగితేనే యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన చివరి వ్యక్తికి చేరేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని భట్టి ఉద్ఘాటించారు. అధికారులు అంకితభావం, పారదర్శకతతో వ్యవహరిస్తేనే ప్రభుత్వ విధివిధానాలపై ప్రజల్లో విశ్వాసం బలపడుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా సమర్థులైన మానవ వనరులను తీర్చిదిద్దడంలో ఎంసిహెచ్ఆర్‌డిఐ నిరంతరం కృషి చేయాలని కోరారు.

బియ్యం ధరలకు చెక్.. హైదరాబాద్ వ్యాప్తంగా దాడులు..!

మొదటిపేజీ తరువాయి.. మార్కెట్‌లో బియ్యం ధరలు పెంచి సామాన్యులను దోచుకుంటున్న వ్యాపారుల ఆట కట్టించేందుకు పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. సాధారణ ప్రజలు విస్తృతంగా వినియోగించే బీపీటీ రకం బియ్యం ధరను కిలో రూ. 66 మించకుండా ప్రభుత్వం కట్టడి చేస్తోంది. పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్ శ్యామ్‌ప్రసాద్ లాల్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ మార్గదర్శకాలను విడుదల చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని వ్యాపార కేంద్రాలపై ఐదు ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రత్యేక దాడులు కొనసాగుతున్నాయి. హోల్‌సేల్, రిటైల్ షాపుల్లో సరుకు నిల్వలు, బోర్డులపై ఉన్న ధరలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అక్రమ నిల్వలు ఉన్నట్లు తేలడంతో ఇప్పటికే 12 మంది వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తెలంగాణ రైతులే పండించిన నాణ్యమైన ధాన్యాన్ని సేకరించి మిల్లింగ్ చేయిస్తున్నామని, వీటిని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (PDS) ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది. వినియోగదారులు అదనపు ధరకు మార్కెట్‌లో బియ్యం కొనకుండా రేషన్ దుకాణాల సేవలను ఉపయోగించుకోవాలని కోరింది. ధరలు అదుపులోకి వచ్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ తనిఖీలు ఆగవని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది. ఆర్ఎన్ఆర్ రకం బియ్యం ధరలను సైతం ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా త్వరలోనే సమీక్షిస్తామని తెలిపారు. నిబంధనలకు లోబడి విక్రయాలు జరిపే వర్తకులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఉమ్మడి పాలమూరును కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్

మొదటిపేజీ తరువాయి..
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని మండలాలనూ తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెంట్లవెల్లి, నవాబుపేట వంటి ప్రాంతాల్లో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా, ఉమ్మడి జిల్లాలోని 15 మండలాలను కరువు జాబితా నుంచి అధికారులు ఎందుకు మినహాయించారో సమాధానం చెప్పాలని నిలదీశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, పశువులకు పశుగ్రాసం లభించక రైతులు తమ పశుసంపదను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ముందే హెచ్చరించినా ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 50% రాయితీతో పశుగ్రాసం, ఉపాధి పనిదినాల పెంపు, అత్యవసర నిధుల కేటాయింపు ద్వారా కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం 180 టీఎంసీల నుంచి 55 టీఎంసీలకు పడిపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ 30 టీఎంసీలు కూడా వాడుకోకముందే పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీటి తరలింపు జరిగిందని విమర్శించారు. కృష్ణా బేసిన్ నీటిని పెన్నా బేసిన్‌కు తరలిస్తుంటే ఇక్కడి అధికారులు, ప్రభుత్వం చూస్తూ ఊరుకున్నారని మండిపడ్డారు. రిజర్వాయర్ల పనులు 99 శాతం పూర్తయినా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును చిన్న చిన్న కారణాలతో నిలిపివేయడం సరికాదన్నారు. రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన యువతీయువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

మేడిగడ్డ జలాలను సద్వినియోగం చేయడంలో ప్రభుత్వం విఫలం! : పాడి కౌశిక్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద అందుబాటులో ఉన్న నీటిని వెంటనే ఎత్తిపోయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం వహించిన అలసత్వం కారణంగానే రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సాగుకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేసీఆర్ హయాంలో రైతుబంధు ద్వారా రైతులకు ధైర్యం కల్పించారని కౌశిక్‌రెడ్డి గుర్తుచేశారు. నష్టపోయిన రైతన్నలకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలని కోరారు. రైతుల అవసరాలను పక్కనబెట్టి కాలయాపన చేయడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీటి నిర్వహణ లోపం ప్రభావం నగర ప్రాంతాలపైనా పడుతోందని ఆయన తెలిపారు. హైదరాబాద్ నివాసితులు తాగునీటి కోసం ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోందని, నిత్యావసర వస్తువుల ధరలు సైతం ఆకాశాన్నంటడంతో సామాన్యుల జీవనం కష్టంగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం మాని, పారే గోదావరి నీటిని రైతులకు ఎందుకు అందించలేకపోతున్నారో స్పష్టం చేయాలని సవాలు విసిరారు. ప్రభుత్వం తక్షణమే మేడిగడ్డ నీటిని పంపింగ్ చేసి, రైతాంగానికి నష్టపరిహారం ప్రకటించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రాజేంద్రనగర్ ఐసీఏఆర్ – ఐఐఆర్ఆర్‌లో రైతు దినోత్సవం

పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్ వ్యవసాయ దిగుబడిని పెంపొందించే ఆవిష్కరణాత్మక పరిశోధనలు చేపట్టాలి : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.

నిత్యం నిఘా, రాజేంద్రనగర్ ప్రతినిధి, అక్టోబర్ 30 : పర్యావరణాన్ని,మానవ ఆరోగ్యాన్ని కాపాడుతూనే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా వినూత్న ఆలోచనలు,మెరుగైన సాగు పద్ధతులు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కొత్త వంగడాలను అభివృద్ధి చేయాలని వ్యవసాయ పరిశోధకులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని ఐసీఏఆర్–భారత వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్)లో నిర్వహించిన రైతు దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు.పీఎం-కిసాన్ పథకం 24వ విడత నిధులు విడుదలైన నేపథ్యంలో పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్‌ను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు.ప్రధానమంత్రి దార్శనికత అయిన వికసిత్ భారత్–2047 సాధనలో రైతులు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారని అన్నారు.తెలంగాణలో కీలకమైన సంస్థ అయిన ఐసీఏఆర్..వ్యవసాయ పరిశోధనా రంగంలో విశేష సేవలందిస్తోందని కొనియాడారు.రైతులు మరింత సమర్థంగా పంటలు సాగు చేసేందుకు,పంట నష్టాలను తగ్గించుకునేందుకు ఐసీఏఆర్ లాంటి పరిశోధన సంస్థలు కొత్త



వంగడాలను అభివృద్ధి చేస్తున్నాయన్నారు.దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు,ఒత్తిడి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.వారి సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనలను,ఆవిష్కరణలను నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.రైతులకు ఆర్థిక సాయాన్ని అందించడంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం–కిసాన్) పోషిస్తున్న పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు.ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు,పరిశోధకుల సలహాలను,సూచనలను పాటించాలని రైతులకు మంత్రి సూచించారు.ఉత్పాదకతను,దిగుబడులను పెంచుకోవడానికి శాస్త్రీయ మార్గదర్శకాలు,మెరుగైన సాగు పద్ధతులను అనుసరించాలని స్పష్టం చేశారు.ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు.వ్యవసాయ దిగుబడిని,పంట ఆరోగ్యాన్ని,ఆదాయాన్ని పెంచడంలో రైతుకు తోడ్పడేలా సంస్థ చేపడుతున్న పరిశోధన కార్యక్రమాల గురించి వివరించారు.అనంతరం శాస్త్రవేత్తలతో రైతులు ముచ్చటించారు. ఇందులో భాగంగా ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు కొత్తగా అభివృద్ధి చేసిన వరి వంగడాలతో పాటు పలు నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు.క్రిమిసంహారక మందుల సరైన వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలిచ్చారు.ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (పీఈఎస్) ఎన్జీవో ప్రతినిధి జయశ్రీ,ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్,ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ సంస్థకు చెందిన ఇతర ప్రతినిధులు,సుమారు 200 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనాలకు భారీ ఏర్పాట్లు

జమ్మికుంట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి ఆవరణలో నవంబర్ 2వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపడుతున్న ఏర్పాట్లను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణంలో భారీ స్వాగత ద్వారాల ఏర్పాటు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర ప్రత్యేక ఏర్పాట్లపై నిర్వాహకులతో సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), స్థానిక వార్డు కౌన్సిలర్ చందా రాజు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు కోరారు.కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రత్యేక స్థలాన్ని కేటాయించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు ముందుగానే కార్యక్రమ ప్రాంగణానికి చేరుకుని తమకు కేటాయించిన సీట్లలో కూర్చొని క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రవచనాలు ప్రారంభమైన అనంతరం ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులకు సహకరించాలని, ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రవచనాలను ఆస్వాదిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు భక్తులకు పిలుపునిచ్చారు.





ప్రతిజ్ఞ దివస్‌ను విజయవంతం చేయాలి



హన్మకొండ, అక్టోబర్ 30(నిత్యం నిఘా ప్రతినిధి): నవంబర్ 23న కాకతీయ యూనివర్సిటీ (కేయూ) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం ఎదుట నిర్వహించనున్న ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు, కార్యక్రమ కన్వీనర్ ఎల్మూరి సాయికుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలో ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయనతో పాటు పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

ఏటూరునాగారం, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు, ఉపాధ్యాయుడి ఓటు నమోదు చేయించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని మాజీ జనగామ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ఇన్‌చార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ఏకైక శక్తి బీఆర్ఎస్ పార్టీయేనని, కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి పేర్కొన్నారు.ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఎండీ ఖాజాపాషా, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు నివాసంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లపాటు సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తుచేశారు. కేటీఆర్ సమర్థవంతమైన నాయకత్వంలో యువతకు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమైనవని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు, ఉపాధ్యాయుడి ఓటును నమోదు చేయించడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి, కాకుల మర్రి ప్రదీప్ రావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, మాజీ ఎంపీపీ తూరం పద్మ, కర్రె రవీందర్, తాడూరి రఘు, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, సర్పంచ్ నాగార్జున, కుమ్మరి చంద్రబాబు, చిన్నికృష్ణ, జాడి బోజారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇట్టం నాగరాజు, మాదరి రాంబాబు, గారె ఆనంద్, ఎంపెల్లి రాజు, కొండాయి చిన్ని, పూజారి కిషోర్, బట్టు గోపి, కాళ్ల రామకృష్ణతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఇన్‌చార్జీలు, మాజీ, ప్రస్తుత సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీపీటీఎఫ్ ఎల్కతుర్తి మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎల్కతుర్తి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఎల్కతుర్తి మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా బి. సారయ్య, ప్రధాన కార్యదర్శిగా పి. సదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా జె. లక్ష్మయ్య, పరిశీలకులుగా ఈ. కుమారస్వామి వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బి. సారయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, టీపీటీఎఫ్ సంఘాన్ని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రధాన కార్యదర్శి పి. సదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే నూతన కార్యవర్గం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, టీపీటీఎఫ్ సభ్యులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలియజేశారు

ప్రతి బాలుడు, బాలికకు సురక్షిత స్పర్శపై అవగాహన తప్పనిసరి

- **ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి**

ఏటూరునాగారం, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రతి బాలుడు, ప్రతి బాలిక సురక్షితంగా ఎదగాలంటే సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శపై అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి అని ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో నిర్వహిస్తున్న 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో జిల్లాలో బాలల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో ఏటూరునాగారం మండలంలోని 12 ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థులకు సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శ, పోక్సో చట్టం-2012పై అవగాహన కల్పించారు. చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ ఏటూరునాగారం, జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం, ఆశ్రమ బాలికల పాఠశాల ఏకే ఘనపూర్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో జడ్జి చండీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు తమ శరీరంపై తమకున్న హక్కులు, వ్యక్తిగత భద్రత, శరీర హద్దుల గురించి తెలుసుకోవాలని సూచించారు. బాలలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు రూపొందించిన పోక్సో చట్టం-2012పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాలల రక్షణ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత మాట్లాడుతూ బాలికలతో పాటు బాలురకు కూడా వ్యక్తిగత భద్రత, శరీర హద్దులు, ఇతరుల పట్ల గౌరవం, సమ్మతి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా వెల్లడించేలా కుటుంబాల్లో, పాఠశాలల్లో సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. బాలల రక్షణకు సంబంధించిన సమస్యలు ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని వివరించారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ ఆధ్వర్యంలో వినూత్నంగా మాట్లాడే బొమ్మ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శ మధ్య తేడాలను ప్రదర్శన రూపంలో వివరించారు. ఎవరైనా అసభ్యకరంగా లేదా ఇబ్బందికరంగా తాకితే వెంటనే అక్కడి నుంచి దూరంగా వెళ్లి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. అలాగే పోక్సో చట్టం-2012, బాల్య వివాహ నిషేధ చట్టం-2006లోని ముఖ్యమైన అంశాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు.బాలల హక్కులను పరిరక్షిస్తూ ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాలల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. తమ శరీరంపై తమకే హక్కు ఉందని, సురక్షిత, అసురక్షిత స్పర్శపై అవగాహన కలిగి ఉంటామని, ఎవరైనా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే 1098 లేదా 112కు సమాచారం అందిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కేజీబీవీ ఏటూరునాగారం పాఠశాలలో విద్యార్థులకు జడ్జి చండీశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత తదితరుల చేతుల మీదుగా ట్రంకు పెట్టెలు, స్కూల్ బ్యాగులు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ మేకల మహేందర్, ఏటూరునాగారం రెండో ఎస్ఐ ఎస్. కాంతారావు, ఏహెచ్‌టీయూ ఎస్ఐ మౌనిక, భరోసా ఎస్ఐ ఎం. రాజ్యలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, మహిళా సాధికారత కేంద్రం, సఖి (ఓఎస్‌సీ) విభాగాల క్షేత్రస్థాయి సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తిలో గంజాయి కలకలం.. ముగ్గురు యువకులు పట్టివేత

- **20 గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం.. ముగ్గురిపై కేసు నమోదు**



ఎల్కతుర్తి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎల్కతుర్తి మండలంలో గంజాయి వినియోగం, విక్రయాలపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి గ్రామ శివారులోని కాకతీయ వాంటేజ్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 20 గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ముగ్గురు యువకులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకుని విచారించగా దామెర గ్రామానికి చెందిన రోడ్డబోయిన శ్రీధర్, మట్టెడ జస్వంత్, పుప్పాల గణేష్‌గా గుర్తించారు.విచారణలో వారు గత రెండేళ్లుగా గంజాయి సేవిస్తున్నట్లు వెల్లడైంది. ఈ నెల 28న శ్రీధర్ హుజురాబాద్‌కు వెళ్లి ఆకాష్ అనే వ్యక్తి వద్ద రూ.1,500 చెల్లించి 30 గ్రాముల గంజాయి కొనుగోలు చేసినట్లు పోలీసులకు తెలిపాడు. అదే రోజు రాత్రి శ్రీధర్, జస్వంత్ కొంత గంజాయి సేవించినట్లు విచారణలో వెల్లడైంది.శుక్రవారం ముగ్గురూ మిగిలిన గంజాయితో కాకతీయ వాంటేజ్ ప్రాంతానికి వెళ్లి సేవించిన అనంతరం, మిగిలిన గంజాయిని ఇతరులకు విక్రయించేందుకు వెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద ఉన్న 20 గ్రాముల గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారి ఘటనా స్థలానికి చేరుకుని పోలీసుల తదుపరి చర్యల్లో పాల్గొన్నారు. ఈ ఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు తెలిపారు.యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

హత్య కేసులో ఇద్దరు సోదరులకు పదేళ్ల జైలు శిక్ష



పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హత్య కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరు సోదరులకు గోదావరిఖని అదనపు జిల్లా సెషన్స్ కోర్టు పదేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన క్రైమ్ నంబర్ 257/2021 కేసులో న్యాయస్థానం ఈ కీలక తీర్పు ఇచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని మండలం తోటగోపయ్యపల్లి గ్రామంలో 2021 అక్టోబర్ 31న కుటుంబ వివాదం నేపథ్యంలో బందెల రాయగట్టు, బందెల లింగయ్య అనే ఇద్దరు సోదరులు బందెల లక్ష్మి కుటుంబ సభ్యులపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అడ్డుకునేందుకు వచ్చిన ఆమె కుమారుడు బందెల రవిపై ఏ1 నిందితుడు రాయగట్టు గొడ్డలితో, ఏ2 నిందితుడు లింగయ్య కర్రతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన రవి మరుసటి రోజు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.ఈ ఘటనపై మంథని పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. సమగ్ర దర్యాప్తు అనంతరం 2021 డిసెంబర్ 22న న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు పదేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు ప్రకటించింది.ఇన్‌చార్జ్ అదనపు జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల తీర్పు వెలువరించగా, ప్రజా న్యాయవాది సీహెచ్ పద్మజ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు.ఈ కేసు దర్యాప్తును ఎస్ఐ పి. చంద్రకుమార్, సీఐ జి. సతీష్ నిర్వహించారు. కోర్టు డ్యూటీ అధికారులు శంకర్, ఆదేశ్, సురేందర్ సాక్షులను న్యాయస్థానంలో హాజరుపరచడంలో సహకరించారు.హత్య కేసులో నిందితులకు శిక్ష పడేలా సమగ్ర దర్యాప్తు నిర్వహించి, న్యాయస్థానంలో విచారణకు అవసరమైన సహకారం అందించిన మంథని పోలీసుల కృషి ఈ తీర్పుతో ఫలించిందని పేర్కొన్నారు.

బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై గ్రామస్తులకు అవగాహన

- **నర్సాపూర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్**

ములుగు జిల్లా /తాడ్వాయి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణతో పాటు పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ సూచించారు. శుక్రవారం తాడ్వాయి మండల పరిధిలోని నర్సాపూర్ పీఎల్ గ్రామంలో తాడ్వాయి ఎస్సై కె. జగదీష్, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామస్తులకు బాల్య వివాహాల నిర్మూలన, బాలల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలు మైనర్లని, వారి సంరక్షణ, భద్రత, భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుంటూ స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.

బాల్య వివాహాల వల్ల బాలికల విద్యాభ్యాసం మధ్యలోనే నిలిచిపోవడంతో పాటు చిన్న వయస్సులో గర్భధారణ, అనారోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, కుటుంబపర మైన ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. బాలికకు 18 సంవత్సరాలు, బాలుడికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

పోక్సో చట్టంపై అవగాహన అవసరం

పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పోక్సో చట్టం-2012ను అమలులోకి తీసుకువచ్చిందని డీఎస్పీ వివరించారు. ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ బాలలేనని, మైనర్లపై జరిగే లైంగిక నేరాలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని తెలిపారు. బాలలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు వాటిని దాచిపెట్టకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

తల్లిదండ్రులకు కీలక సూచనలు

పిల్లలకు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, అనుచితంగా తాకినా వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసేలా ధైర్యం కల్పించాలని అన్నారు.



కుటుంబ గౌరవం పేరుతో బాలలపై జరిగే వేధింపులను దాచిపెట్టకూడదని సూచించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపులకు ఎవరూ సహకరించకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగంలో పిల్లలకు తగిన జాగ్రత్తలు తెలియజేయాలని తెలిపారు.

గతంలో నమోదైన బాల్య వివాహాలు, పోక్సో కేసులను ఉదాహరణలుగా వివరిస్తూ ఇటువంటి నేరాలకు పాల్పడితే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలను గ్రామస్తులకు వివరించారు.

బాలల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఎస్పీ స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు లేని సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎస్సై కె. జగదీష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, నర్సాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఏకీకరణ దినోత్సవ వేడుకలు

- **సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం: ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ**



హనుమకొండ, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): భారత రత్న, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని లాల్ బహదూర్ కళాశాలలో జాతీయ ఏకీకరణ దినోత్సవ (రాష్ట్రీయ ఏకతా దివస్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, దార్శనికత నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులతో దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడతామని జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఆ తర్వాత ఎన్‌సీసీ కేడెట్లు, విద్యార్థులు కళాశాల ప్రాంగణం నుంచి ములుగు రోడ్డు వరకు జాతీయ జెండాలు చేతబట్టి సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ‘సర్దార్ పటేల్ అమర్ రహే’, ‘భారత్ మాతాకీ జై’ నినాదాలతో ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాలలో వీబీజీ-రామ్-జీ పనులకు శ్రీకారం

- **నీటి వనరుల సంరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్**

ములుగు జిల్లా / తాడ్వాయి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): తాడ్వాయి మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో వీబీజీ-రామ్-జీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ శ్రీకారం చుట్టారు. గ్రామ పంచాయతీ పరిధిలోని కొడిశెలలో కుంట పనులను పరిశీలించి, ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ వీబీజీ-రామ్-జీ కార్యక్రమం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సువర్ణ అవకాశమని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు.ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వృథాగా వెళ్లే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని వివరించారు. ఫామ్ పాండ్ పనుల ద్వారా నీటి నిల్వలను పెంచుకోవడంతో పాటు చేపల పెంపకానికి కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాలంటే ప్రతి నీటి బొట్టును పొదుపు చేసుకోవాలని, నీటిని వృథా చేస్తే భవిష్యత్తులో తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామపంచాయతీ నల్లాల ద్వారా నీటిని వినియోగించే ప్రజలు తమకు అవసరమైనంత నీటిని మాత్రమే తీసుకుని, అనంతరం నల్లాలను మూసివేయాలని సూచించారు. నీటిని వృథా చేస్తే సంబంధిత నల్లా కనెక్షన్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు ప్రభుత్వంతో మమేకమై అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములైనప్పుడే గ్రామ ప్రగతి సాధ్యమవుతుందని రవీందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడెం రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఊకే ప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





పచ్చదనం పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, కాలనీ ప్రజలు ముందుకు రావాలి

- **ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి: అదనపు కలెక్టర్ వై.వి. గణేష్**

వరంగల్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనం పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, కాలనీ ప్రజలు ముందుకు రావాలని వరంగల్ అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ పిలుపునిచ్చారు.గ్రీన్ ట్రై సిటీ మరియు కడారి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్‌లోని లేబర్ కాలనీలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల ప్రాంగణాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు పెంచేందుకు అనువైన రక్షిత ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ, మనుగడకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు 12 అడుగుల ఎత్తు కలిగిన పెద్ద మొక్కలను నాటడం వల్ల అవి బతికే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 12 అడుగుల ఎత్తు కలిగిన 100 మొక్కలను నాటారు.కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి టి. ప్రశాంత్, గ్రీన్ ట్రై సిటీ ప్రతినిధులు, స్ప్రింగ్స్, యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్‌మెంట్ (UFEP), కడారి ఫౌండేషన్, అభ్యుదయ సేవా సమితి, చేయూత సేవా సంస్థ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, ఈఎస్ఐ ఆసుపత్రి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి.. పచ్చని వరంగల్ నిర్మాణంలో భాగస్వాములు కండి!

జాతీయ ఐక్యతా వేడుకలకు ఏక్తా నగర్‌కు చేరుకున్న పోతంగల్ బీజేపీ నాయకులు

పోతంగల్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్ (కేవడియా)లో నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) వేడుకల్లో పాల్గొనేందుకు పోతంగల్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు అక్కడికి చేరుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ పోతంగల్ మండల అధ్యక్షుడు బజరంగ్ హన్మాండ్లు, హంగార్గ బీజేపీ బూత్ అధ్యక్షుడు అల్లంది గిరిధర్ ఏక్తా నగర్‌కు చేరుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను చాటిచెప్పే జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం పట్ల వారు ఆసక్తి వ్యక్తం చేశారు.దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు జాతీయ సమైక్యతా భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు.



నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రండి - డీసీపీ రామ్‌రెడ్డి

పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీసీపీ భూక్య రామ్‌రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని, దానం చేసిన రక్తాన్ని శరీరం తిరిగి ఉత్పత్తి చేసుకుంటుందని వివరించారు. రక్తదానంపై ఉన్న అపోహలను వీడి యువతతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని సూచించారు.రానున్న రోజుల్లో



సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో సుమారు వెయ్యి మంది రక్తదాతలను గుర్తించి, వారిని స్వచ్ఛంద రక్తదానానికి ప్రోత్సహించేలా సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీసీపీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐలు చంద్రకుమార్, మధుకర్, సుధాకర్, రెడ్‌క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సభ్యులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు చట్టాలపై అవగాహన అవసరం: ఏసీపీ వెంకటేశ్

వరంగల్ జిల్లా / పర్వతగిరి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి):విద్యార్థినులు తమ హక్కులు, భద్రత పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఏసీపీ వెంకటేశ్ సూచించారు.పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్–వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో శుక్రవారం లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకటేశ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు, బాలికల భద్రతకు చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయని, వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, అనుచితంగా మాట్లాడినా లేదా ఇబ్బందులకు గురిచేసినా మౌనంగా ఉండకూడదని సూచించారు. అలాంటి విషయాలను వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, ఫోన్ నంబర్లు పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో వేధింపులకు గురైతే సంబంధిత ఆధారాలను భద్రపరిచి పోలీసులకు ఫిర్యాదు చేయాలని వివరించారు.విద్యార్థినులు చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణను అలవర్చుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా ఆలోచనాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటూ లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తోటి విద్యార్థుల భద్రత పట్ల కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సురక్షితమైన, భయరహిత విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై రాజ్‌కుమార్, ఆర్డీఎఫ్ హైస్కూల్ అసిస్టెంట్ హెడమాస్టర్ సంతోష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్, అధ్యాపకులు జయశంకర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి, వేణు, కిషన్, మోహన్ రెడ్డి, తిరుమల, పీడీ బి. రాజు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.6.84 లక్షల హుండీ ఆదాయం

- 90 రోజుల కానుకల లెక్కింపు.. తొమ్మిది హుండీల ద్వారారూ.6,84,975 సమకూరింపు



ములుగు జిల్లా / మంగపేట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.6,84,975 ఆదాయం సమకూరింది.2026 జూలై 31 నుంచి అక్టోబర్ 29 వరకు 90 రోజుల పాటు భక్తులు స్వామివారికి సమర్పించిన మొక్కుబడులు, కానుకలతో కూడిన తొమ్మిది



హుండీలను లెక్కించగా మొత్తం రూ.6,84,975 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి. ప్రసాద్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవా బృందం సభ్యులు, భక్తులు, గ్రామస్తులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మడే బిక్షపతి



హనుమకొండ, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో పిన్నోజు జ్యోతి–రాజేశ్వరరావు దంపతుల కుమార్తె కృష్ణ మాధవి వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి నూతన వధూవరులు కృష్ణ మాధవి, యశ్వంత్ సూర్యనారాయణలను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులను అభినందించారు.ఈ సందర్భంగా మడే బిక్షపతి మాట్లాడుతూ.. పిల్లలకు ఉన్నత విద్యను అందించి, వారు సమాజంలో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడేలా తీర్చిదిద్దిన తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. విద్యతో ఉన్నత స్థానాలకు చేరుకున్న పిల్లలు నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగడం తల్లిదండ్రులకు గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, రమేష్, అగ్రంపాడు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ప్రభాకర్, మాజీ ప్రధానోపాధ్యాయులు వెంకటకృష్ణ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆత్మకూరు మండల అధ్యక్షుడు భాను ప్రకాష్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చిదురాల సుధాకర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు



ఎల్కతుర్తి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్ కుమారుడు, ఎల్కతుర్తి మండల కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ సోదరుడు బత్తిని అరవింద్ గౌడ్ కుటుంబాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అరవింద్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేశవాపూర్ గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు మోడెం సమ్మయ్య గౌడ్ తల్లి మోడెం సుశీల ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని కూడా నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మోటపోతుల రాజు గౌడ్, దూలం ప్రభాకర్ గౌడ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శి ముంజ విజేందర్ గౌడ్, కుర్ర సాంబమూర్తి గౌడ్, కుర్ర ప్రకాష్ గౌడ్, బత్తిని సంపత్ గౌడ్, బత్తిని వెంకన్న గౌడ్‌తో పాటు పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో సత్తా చాటుతున్న మంథని యువ బౌలర్

- హెచ్‌సీఏ వన్డే లీగ్‌లో ఐదు వికెట్లతో మెరిసిన ఖాజా మజహరుద్దీన్

పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) వన్డే లీగ్‌లో మంథనికి చెందిన యువ క్రికెటర్ ఖాజా మజహరుద్దీన్ అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఎలిగెంట్ జట్టు తరఫున మారేడ్‌పల్లి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో తన బౌలింగ్ ప్రతిభను చాటుకున్నాడు.ఈ మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసిన ఖాజా ఒక మెయిడిన్ ఓవర్‌తో పాటు 48 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను కట్టడి చేస్తూ తన ప్రతిభను నిరూపించుకున్నాడు.టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమీల్ అహ్మద్ తనయుడైన ఖాజా, హైదరాబాద్‌లో కోచ్ సలాం బయాష్ వద్ద క్రికెట్‌లో శిక్షణ పొందుతున్నాడు. క్రికెట్‌లో మరింత రాణించి తన సొంతూరు మంథనికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపాడు.యువ క్రికెటర్ ఐదు వికెట్లు సాధించి ప్రతిభ కనబరచడంపై మంథని ప్రాంత క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.



యాద్గార్‌పూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

- **హార్వెస్టర్‌ను ఢీకొన్న బైక్.. ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**



నిజామాబాద్ జిల్లా/ కోటగిరి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): కోటగిరి మండలం యాద్గార్‌పూర్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. కోటగిరి వైపు నుంచి దోమలెడిగి గ్రామానికి వెళ్తున్న బైక్ యాద్గార్‌పూర్ శివారులో ఎదురుగా వస్తున్న మిషన్ హార్వెస్టర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాద సమాచారం అందుకున్న కోటగిరి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. ఈ ప్రమాదంతో యాద్గార్‌పూర్ పరిసర ప్రాంతాల్లో విషాదం నెలకొంది.

వాలీబాల్‌లో సత్తా చాటిన ఆర్డీఎఫ్ విద్యార్థి



వరంగల్ / పర్వతగిరి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పర్వతగిరి మండలం కల్లెడలోని ఆర్డీఎఫ్ వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థి ఎర్రం సిద్ధార్థ ఎంపికయ్యాడు. ఈ నెల 28న వరంగల్‌లోని ఓ సిటీలో నిర్వహించిన అండర్–17 వాలీబాల్ టోర్నమెంట్– సెల క్షన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్ధార్థ ఈ నెల 31న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ విద్యార్థిని అభినందించి, జిల్లా స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్, అధ్యాపకులు జయశంకర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి, వేణు, కిషన్, మోహన్ రెడ్డి, తిరుమల, పీడీ బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో సత్తా చాటిన ఆర్డీఎఫ్ విద్యార్థి

- **ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం: కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు**



పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురిలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మున్సిపల్ సిబ్బంది వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, క్రిమికీటకాల వ్యాప్తిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు మాట్లాడుతూ.. వార్డులో పారిశుధ్య నిర్వహణకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.పారిశుధ్య చర్యలకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డికి కౌన్సిలర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



పెద్దపల్లి జిల్లా / కమాన్‌పూర్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కమాన్‌పూర్ తహసీల్దార్ వాసంతి సూచించారు. మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అధ్యక్ష తన నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ధైర్యంగా స్పందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకొని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని పేర్కొన్నారు.గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఏవైనా సమస్యలు ఉన్నాయా, కులం పేరుతో దూషణలు జరుగుతున్నాయా, ప్రజలకు చట్టాలపై ఎంతవరకు అవగాహన ఉందనే అంశాలను అధికారులు గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. సామాజిక హక్కుల పరిరక్షణకు ప్రజల్లో చైతన్యం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు, నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షురాలు ఇరుగురాల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, ఆర్ఐ స్రవంతి, ఏఎస్సై, జీపీఓ, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ పెట్రోల్ లేదంటూ.. ప్రీమియం పెట్రోల్ విక్రయాలా?

- **నయీంనగర్ పెట్రోల్ బంక్‌పై వాహనదారుల ఆరోపణలు.. అధికారుల తనిఖీలకు డిమాండ్**



హనుమకొండ /నయీంనగర్ , అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ నగరంలోని కొన్ని పెట్రోల్ బంకుల నిర్వహణ తీరుపై వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నయీంనగర్ ప్రాంతంలోని ఓ పెట్రోల్ బంక్‌లో సాధారణ పెట్రోల్ అందుబాటులో లేదని చెబుతూ, అధిక ధర కలిగిన ప్రీమియం (పవర్) పెట్రోల్ మాత్రమే విక్రయిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.శుక్రవారం బంక్‌కు వెళ్లిన వాహనదారులకు సాధారణ పెట్రోల్ అయిపోయిందని సిబ్బంది చెప్పడంతో వారు అసహనం వ్యక్తం చేశారు. సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే ప్రీమియం పెట్రోల్‌కు లీటరుకు సుమారు రూ.7 అదనంగా చెల్లించాల్సి వస్తోందని, దీంతో రోజువారీ ప్రయాణాలు చేసే సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నగరంలోని మరికొన్ని పెట్రోల్ బంకుల్లోనూ ఇదే తరహాలో సాధారణ పెట్రోల్ కొరత ఉందంటూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాహనదారులు ఆరోపించారు. బంక్ సిబ్బందిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని మండిపడ్డారు.సంబంధిత పౌర సరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు వెంటనే స్పందించి నయీంనగర్‌తో పాటు నగరంలోని పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. సాధారణ పెట్రోల్ నిల్వలు, విక్రయాలపై విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ దారా కవిత

- **పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష.. గంజాయి కేసును ఛేదించిన కానిస్టేబుళ్లకు అభినందనలు**





హనుమకొండ/హసన్‌పర్తి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. కాజీపేట డివిజన్ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆమె వెంట ఉన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను డీసీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ రికార్డులు, కేసుల పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించారు. సన్నిహిత విభాగం, రైటర్ విభాగం, సైబర్ నేరాల విభాగం, సాంకేతిక బృందం, న్యాయస్థానాల విధుల నిర్వహణలో సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సైబర్ నేరాల విభాగం, సాంకేతిక బృందం మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు.

గంజాయి కేసును ఛేదించిన సిబ్బందికిప్రశంసలు

ఇటీవల హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు తిరుపతి, వెంకటస్వామి, బావు సింగ్‌లను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. నేరాల నియంత్రణలో ఇదే అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.

అనంతరం సిబ్బందితో మాట్లాడిన డీసీపీ.. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, విభాగాల వారీగా పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఈ తనిఖీల్లో ఏఎస్ఐ ఆర్. మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుళ్లు డి. యాదగిరి, బి. లక్ష్మణ్, ఆర్. శంకర్, బి. మంజుల, క్రైమ్ పార్టీ సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయంలో వైభవంగా ఆరుద్రోత్సవం



జనగామ జిల్లా / పాలకుర్తి, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): జనగామ జిల్లా పాలకుర్తిలోని చండికా సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో రుద్రసహిత పంచసూక్త మంత్రోచ్చారణల మధ్య విశేష అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించి పంచహారతులు, నక్షత్ర హారతి, నీరాజనం, మంత్రపుష్పం సమర్పించారు. గర్భాలయంలో దీపోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహా దారుగా మాడిశెట్టి కొమురయ్య పటేల్

- **నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు.. పలువురి హర్షం**



వరంగల్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి) తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుగా వరంగల్ మండలానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ మాడిశెట్టి కొమురయ్య పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.కొమురయ్య పటేల్ నియామకంపై సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గజ్జి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి బసవరాజు సాంబయ్య, షబ్బీర్ అలీ, పగిడ ధర్మారావు, మాడిశెట్టి చంద్రశేఖర్ పటేల్, శ్రీరామ్ నారాయణ, వేణు, లక్కసు రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ డీలర్‌గా కొమురయ్య పటేల్ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పలువురు రేషన్ డీలర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దోపిడీ అంతం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు విప్లవకారులు



మహబూబాబాద్/ తొర్రూరు, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): దేశంలో పీడిత ప్రజలపై కొనసాగుతున్న దోపిడీ, పీడన, అణచివేతను అంతం చేయాలనే లక్ష్యంతో విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం తొర్రూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ భూమి, భుక్తి, దేశ విముక్తి లక్ష్యంగా సాగిన సుదీర్ఘ విప్లవోద్యమంలో వేలాది మంది తమ జీవితాలను త్యాగం చేసి ప్రజా పోరాటాలకు అంకితమయ్యారని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయమైన దోపిడీ లేని సమాజ నిర్మాణం ఇంకా నెరవేరలేదని, ఆ లక్ష్య సాధన బాధ్యతను నేటి యువత చేపట్టాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం ప్రజలకు అనేక హామీలు ఇస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలను ప్రశ్నించే వారిపై నిర్బంధం ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగం, పేదరికం, వలసలు, ఆకలి చావులు తదితర సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారీ అనుకూల విధానాల వల్ల పేదలు మరింత పేదరికంలోకి నెట్టబడుతున్నారని పేర్కొన్నారు. ఐక్యంగా సమరశీల వర్గ పోరాటాలు నిర్వహిస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకు అమరవీరుల ఆశయాల బాటలో నడవాలని పిలుపునిచ్చారు.అమరవీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుంచి 7 వరకు గ్రామగ్రామాన సంస్మరణ సభలు నిర్వహించాలని, జెండా ఆవిష్కరణలు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు ఉడుగుల రాములు, ఇరుగు అనిల్, సెగ్గం యాకయ్య, చింతా నవీన్, యాకయ్య, వెంకన్న, వీరన్న, మధు, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



సుల్తానాబాద్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): క్రీడల ద్వారా ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందడంతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావచ్చని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 70వ ఎసీఎఫ్ ఈస్ట్‌వివిలే కరీంనగర్ జిల్లా అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలు, ఎంపికలను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల ఆటతీరును తిలకించి వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరైన పాఠశాలను సుల్తానాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.3 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆర్చరీ క్రీడలో రెండు బంగారు పతకాలు సాధించిన పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలానికి చెందిన చికితను యువ క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆమెకు రూ.4.32 కోట్ల ప్రోత్సాహం లభించిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్‌రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించాలి

- **ప్రతి పాఠశాలలో దివ్యాంగ పిల్లల గుర్తింపుపై ఉపాధ్యాయులకు అవగాహన.. 'ప్రశస్త్ 2.0' కార్యక్రమం నిర్వహణ**

ములుగు జిల్లా/ వాజేడు, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రతి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు సూచించారు.శుక్రవారం వాజేడు మండలం నాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి 'ప్రశస్త్ 2.0' ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి అవసరమైన విద్యా సహాయం, ప్రత్యేక శ్రద్ధ అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి సయ్యద్ అలీముద్దీన్ ఖాద్రి, మోడెం లక్ష్మి, దుర్గానంద్ వనరుల వ్యక్తులుగా వ్యవహరించారు. మూడు నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో 21 రకాల వైకల్య లక్షణాలను 61 ప్రశ్నల ద్వారా ఉపాధ్యాయులు, ప్రత్యేక విద్యా బోధకులు గుర్తించే విధానాన్ని వివరించారు. గుర్తించిన పిల్లలకు సకాలంలో ప్రత్యేక బోధన, అవసరమైన చికిత్స, వివిధ రకాల చికిత్సా విధానాలు అందించడంతో పాటు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు (యూడీఐడీ) పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాజేడు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక విద్యా బోధకులు పాల్గొన్నారు.

పీఆర్సీ నివేదిక తెప్పించి వెంటనే అమలు చేయాలి



మహబూబాబాద్ / తొర్రూరు, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీ కృష్ణ, జిల్లా కోశాధికారి, జిల్లా ఎన్నికల పరిశీలకుడు కొండ నాగమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు దాటినా ఇప్పటివరకు పీఆర్సీ నివేదికను తెప్పించుకోకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు.గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని డీఎన్‌టీపీఎస్ దుబ్బతండా పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ తొర్రూరు మండల మహాసభ మండల శాఖ అధ్యక్షుడు ఎండీ రఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మురళీకృష్ణ, కొండ నాగమల్లయ్య మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయడంతో పాటు ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కోశాధికారి, ఎన్నికల పరిశీలకుడు కొండ నాగమల్లయ్య, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఈదురు రమేష్, సీనియర్ నాయకుడు బందు నారాయణ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి టీఎస్‌యూటీఎఫ్ తొర్రూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా ఓరుగంటి చైతన్య, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల మహేందర్, ఉపాధ్యక్షులుగా సీహెచ్ శంకర్, సాధిక సుల్తానా, కోశాధికారిగా పి. యాకేందర్, కార్యదర్శులుగా ఈ. మల్లయ్య, జె. శోభ, ఎం. మమత, జె. రంజిత్ కుమార్ ఎన్నికయ్యారు. జిల్లా ప్రతినిధిగా ఎండీ రఫీ, ఆడిటర్‌గా బి. మహేష్, సంపాదక మండలి సభ్యులుగా జి. వనజ, ఎన్. స్రవంతి, డి. మౌనిక, క్రీడా, సాంస్కృతిక కమిటీ సభ్యులుగా ఎం. పల్లవి, చిత్రాంజలి, విద్యా విషయక విభాగం కన్వీనర్‌గా ఏ. సమత ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీకి ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్/వర్ధన్నపేట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సంరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఢిల్లీ బయలుదేరారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1న దేశ రాజధానిలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు తరలివెళ్తున్నారు.ఎమ్మెల్యే నాగరాజుతో పాటు వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, కాంగ్రెస్ న్యాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మాని శేఖర్‌రావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ ఢిల్లీ పయనమయ్యారు.ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు, ఓటు హక్కు పరిరక్షణ ప్రధాన అంశాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాజ్యాంగ పరిరక్షణ అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించడమే కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నాయి.రాహుల్ గాంధీ పిలుపుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు హాజరవుతుండగా, వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నేతృత్వంలో ముఖ్య నాయకులు పాల్గొనడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



వరంగల్/వర్ధన్నపేట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టనున్న డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్ నిర్మాణ పనులకు ఎంపీడీవో వెంకటరమణ, గ్రామ సర్పంచ్ కౌడగాని సునీత శ్రీకారం చుట్టారు.కాలనీలో మురుగునీటి సమస్యను తగ్గించి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్రవంతి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని గ్రామ పాలకవర్గం తెలిపింది.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

గోపి తాళ్ల అల్లికలో ప్రత్యేక గుర్తింపు.. జక్కోజు చంద్రకళ కన్నుమూత



జనగామ జిల్లా , అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): బంగారు గోపి తాళ్ల అల్లికలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జనగామ జిల్లా షామీర్‌పేట గ్రామానికి చెందిన జక్కోజు చంద్రకళ (69) మృతి చెందారు. ఆమె మరణం స్వర్ణకార వృత్తికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ముఖ్య సలహాదారు నారోజు రామేశ్వరాచార్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి సంతాపం తెలుపుతూ ఘనంగా నివాళులర్పించారు.చంద్రకళ సుమారు నాలుగు దశాబ్దాలపాటు స్వర్ణకార వృత్తికి సేవలందించారు. ముఖ్యంగా బంగారు గోపి తాళ్ల అల్లికలో విశేష నైపుణ్యం సంపాదించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. జనగామ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన స్వర్ణకారులు బంగారు తీగలను ఆమె వద్దకు తీసుకెళ్లి గోపి తాళ్లుగా అల్లించుకునేవారు. బంగారం, వెండితో మొలతాళ్లు అల్లడంలోనూ ఆమెకు ప్రత్యేక నైపుణ్యం ఉండేది.ఆమె వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు సైతం గోపి తాళ్ల అల్లికలో శిక్షణ పొందారు. గతంలో ఒక వరుస గోపి తాడు అల్లినందుకు ఐదు రూపాయలు, రెండు వరుసలకు పది రూపాయలు కూలీగా తీసుకునే రోజులను నారోజు రామేశ్వరాచార్యులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.చంద్రకళ తనకు స్వయానా మేనవదిన అవుతారని, ఆమెతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఎప్పటికీ మరువలేనని రామేశ్వరాచార్యులు పేర్కొన్నారు. దశాబ్దాలపాటు తన వృత్తి నైపుణ్యంతో ఎంతోమందికి సేవలందించిన ఆమె మృతి బాధాకరమని అన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతురాలికి ఇద్దరు కుమారులు జక్కోజు శ్రీధర్, జక్కోజు శ్రవణ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారులు జనగామ పట్టణంలో స్వర్ణకార వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆమెకు మనుమలు, మనుమరాళ్లు ఉన్నారు. చంద్రకళ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ నారోజు రామేశ్వరాచార్యులు నివాళులర్పించారు.

ఎన్‌హెచ్–163జీ భూసేకరణకు సహకరించాలి

- **రైతులకు త్వరగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



హనుమకొండ, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): పరకాల పరిధిలో ఎన్‌హెచ్–163జీ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు దామెర, శాయంపేట, పరకాల మండలాల పరిధిలోని పలు గ్రామాల రైతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ఆయా గ్రామాల్లో ఇంకా పూర్తికాని భూసేకరణ ప్రక్రియపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని, ఇందుకు రైతులు సహకరించాలని కోరారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం త్వరగా అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, మేనేజర్ లింగయ్య, పరకాల ఆర్డీవో డీఎస్. వెంకన్న, శాయంపేట, దామెర, పరకాల తహసీల్దార్లు ప్రవీణ్‌కుమార్, జ్యోతి వరలక్ష్మీదేవి, విజయలక్ష్మి, భూసేకరణ విభాగం పర్యవేక్షకుడు జగత్‌సింగ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ నిధులపై రాజకీయ నాయకుల పెత్తనం ఏమిటి?



ములుగు జిల్లా/ వెంకటాపురం, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి):ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీల నిధులపై రాజకీయ నాయకుల పెత్తనం ఏమిటని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయిదొర ప్రశ్నించారు. ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి రాజకీయ నాయకులు అడ్డుపడితే సహించేది లేదని హెచ్చరించారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం కమ్మరిగూడెంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పూనెం సాయిదొర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు రాజకీయ పార్టీ నాయకులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సర్పంచులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎన్నికల అనంతరం రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు తలొగ్గకుండా గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.గ్రామపంచాయతీల నిధులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే స్వేచ్ఛ ప్రజాప్రతినిధులకు ఉండాలని, రాజకీయ నాయకుల జోక్యం లేకుండా గ్రామ పాలన సాగాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల జోక్యం తగ్గినప్పుడే ఆదివాసీ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఆదివాసీ చట్టాలు పూర్తిస్థాయిలో అమలవుతాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి అడ్డుపడే రాజకీయ శక్తులను ఆదివాసీలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.ఎంతోమంది ఆదివాసీ అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే ఆదివాసీ హక్కులు, చట్టాలు సాధించుకున్నామని గుర్తుచేశారు. ఏజెన్సీ చట్టాల ద్వారా లభించిన రిజర్వేషన్లతోనే ఆదివాసీ ప్రజాప్రతినిధులు అధికారంలోకి వస్తున్నారని, ఆ చట్టాలు నిర్వీర్యమైతే భవిష్యత్తులో రిజర్వేషన్లకూ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆదివాసీ హక్కులు, చట్టాల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో పూనెం విజయ్, ప్రసాద్, కృష్ణార్జునరావు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం, ఏజెన్సీ చట్టాల అమలుకు సోమవారం భారీ ధర్నా



ములుగు జిల్లా/వాజేడు, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఏజెన్సీ ప్రాంతంలోని భూ సమస్యలను పరిష్కరించాలని, ఆదివాసీ హక్కులకు రక్షణ కల్పించే చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వెంకటాపురం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్ తెలిపారు.వాజేడు మండల కేంద్రంలో ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో దీర్ఘకాలంగా పరిష్కారం కాని భూ సమస్యలపై, ఏజెన్సీ చట్టాల అమలుపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించనున్న ధర్నాలో ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామపంచాయతీలో పీసా చట్టం ప్రకారం గ్రామసభలు నిర్వహించాలని, గిరిజనేతరులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలంటే ముందుగా సంబంధిత అనుమతులు పొందిన తర్వాతే పనులు ప్రారంభించాలని అన్నారు. గ్రామసభల అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయకూడదని స్పష్టం చేశారు.రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు చొరవ తీసుకొని ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా ఆదివాసీల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఏఎన్ఎస్ రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శి యలం అశోక్, నాయకులు పర్శిక రామకృష్ణ, మోడెం బాబురావు, మడప పాగిడయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై వరంగల్ పోలీసుల ఉక్కుపాదం

- **ఆరు ప్రాంతాల్లో తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు.. 107 మందికి పరీక్షలు నిర్వహించగా 29 మందికి పాజిటివ్**



వరంగల్, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): నేరరహిత వరంగల్.. మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు శుక్రవారం తెల్లవారుజామున విస్తృత తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభుని పేట, శివనగర్, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టాయి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు, సమాజ భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి చికిత్స, కౌన్సెలింగ్ అందించి తిరిగి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.తనిఖీల్లో భాగంగా రౌడీషీటర్లు, పాత నేరస్థులు, మాదకద్రవ్యాల కేసుల్లో ప్రమేయం ఉన్నవారు, అనుమానితులు కలిపి మొత్తం 107 మందిని అదుపులోకి తీసుకొని పరీక్షలు నిర్వహించగా, 29 మందికి పాజిటివ్ వచ్చినట్లు వెల్లడించారు. వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన ధ్రువపత్రాలు, నంబరు పలకలు లేని 17 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, మూడు విద్యుత్ మోటారు పంపులను నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో పిటా చట్టం కింద ఒక కేసు నమోదు చేసినట్లు వివరించారు.కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించారు. నేరాల నియంత్రణలో నిఘా కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి కాలనీలో సామూహికంగా నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీపీ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే డయల్ 100, 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నరసింహారావు, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్, మిల్స్ కాలనీ, మడికొండ, ఐటీ కోర్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Bura Nagesh Goud, on behalf of Amulya Publications & Printers Graphics, Editor - Bura Nagesh Goud, is responsible for news selection under PRB act prgi.gov.in RNI. TGTEL/25/A1665, # 5-11-1014/A, Naim Nagar, Hanamkonda, Warangal, Telangana, India - 506009, Cell : 9441974025, 9440170543 Email:nityamnigha.acs@gmail.com

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

తెలంగాణ ఉద్యమకారుల హామీలు వెంటనే అమలు చేయాలి

- **250 గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పింఛను కల్పించాలి**
- **తహసీల్దార్‌కు మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వినతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చర్ల, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చర్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపిన, లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారులకు దశాబ్ద కాలంగా సరైన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణ ఖర్చులు, నెలకు రూ.25 వేల పింఛను, ఆరోగ్య కార్డులు, ఉద్యోగాలు కల్పించాలని కోరారు.ఉద్యమకారుల పిల్లలకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్య అందించాలని, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఉద్యమకారుల వివరాల సేకరణ కోసం వెంటనే ప్రత్యేక అంతర్జాల నమోదు వేదికను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు, ఉపాధ్యక్షుడు వెంగళ వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు బీర జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు పరిశీలనలో జాప్యం



వరంగల్/వర్ధన్నపేట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలన జాప్యంపై పట్టభద్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టడంలో ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి గడువు కావడంతో అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు దక్కుతుందా లేదా అన్న ఆందోళన నెలకొంది. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఓ పట్టభద్రుడు గత నెల 29న ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటివరకు క్షేత్రస్థాయి విచారణ జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తు చేసి రోజులు గడుస్తున్నా అధికారులు స్పందించక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పరిశీలన వేగవంతం చేయాలి

మరోవైపు దరఖాస్తుల స్వీకరణ గడువు దగ్గరపడుతున్నా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం కావడం లేదని పట్టభద్రులు ఆందోళన చెందుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అర్హత కలిగిన పలువురు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

పరిశీలన వేగవంతం చేయాలి

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని పట్టభద్రులు డిమాండ్ చేస్తున్నారు. ఓటు హక్కు కల్పించాల్సిన అధికార యంత్రాంగమే పరిశీలనలో జాప్యం చేస్తే అర్హులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రతి దరఖాస్తును గడువులోగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారుల జాప్యం కారణంగా ఒక్క అర్హుడి ఓటు హక్కు కూడా దూరం కాకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు.

మారుమూల గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అభినందనీయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/చర్ల, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని తెలంగాణ సేవాభారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్ పిలుపునిచ్చారు. మారుమూల గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఆదివాసీలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ, వనవాసీ కళ్యాణ పరిషత్, సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రామదాసు స్వాస్థ్య సేవాయాత్ర ప్రారంభోత్సవం శుక్రవారం చర్లలోని కొమరం భీమ్ విద్యార్థి నిలయంలో జరిగింది. సేవాభారతి మండల కార్యదర్శి కీర్తి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివశంకర్ పాల్గొని వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి 500 మంది వైద్య విద్యార్థులు గిరిజన గ్రామాల్లో సేవలందించేందుకు ముందుకు రాగా, వారిలో 100 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు చర్ల మండలంలోని 10 మారుమూల ఆదివాసీ గ్రామాల్లో మూడు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.1952లో ప్రారంభమైన వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాల్లో సేవలందిస్తోందని, ఏటా 7 వేల మంది నిరుపేద ఆదివాసీ విద్యార్థులకు విద్యను అందిస్తోందని వివరించారు. మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందన్నారు. జిల్లాలో 62 ఏకోపాధ్యాయ విద్యా కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి బాధితులకు సేవలందించారని గుర్తుచేశారు.సమాజ సేవకు, పేదల అభ్యున్నతికి కృషి చేసినప్పుడే మానవ జీవితానికి సార్థకత చేకూరుతుందని శివశంకర్ అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య విద్యార్థులు మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం ఇతరులకు ఆదర్శమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ నాగరాజు, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు డాక్టర్ సాయి సందీప్, వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలతతో పాటు ఖమ్మం, సిద్దిపేట, మహబూబాబాద్, నల్గొండ, భూపాలపల్లి, సూర్యాపేట, రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 100 మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం సహించేది లేదు : జిల్లా కలెక్టర్ అంకిత్.



నిత్యం నిఘా, భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 : గుండాల మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటించి భూ రీ సర్వే పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ రైతుల సమక్షంలోనే భూముల హద్దులు నిర్ధారించాలని, రైతుల వివరాలు నమోదు చేస్తూ నవంబర్ 15లోగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు, వైద్య పరికరాల లభ్యతను పరిశీలించి, అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఏకలవ్య పాఠశాల తనిఖీలో తరగతులు సక్రమంగా నిర్వహించకపోవడం, మరుగుదొడ్ల అపరిశుభ్రత, కుళ్లిన కూరగాయలు, నాణ్యతలేని భోజనాన్ని గుర్తించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వంట మనిషిని తొలగించాలని, పాఠశాల ప్రిన్సిపాల్‌కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని స్పష్టం చేశారు.విద్యార్థుల విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, భోజన నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.ఈ పర్యటనలో సర్పంచ్ రాధా, తహసీల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ పార్వతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండగా పదో తరగతి సహచరులు



వరంగల్/వర్ధన్నపేట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): కష్టకాలంలో తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి 1995–96 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఎం.డి. వాహిద్ పాషా ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న ఆయనతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థి మిత్రులు మానవతా దృక్పథంతో స్పందించారు. మిత్రుడిని కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు సహాయంగా రూ.31,500 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. ఎన్ని సంవత్సరాలు గడిచినా, ఎక్కడ ఉన్నా పాఠశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికీ చెరిగిపోదని అన్నారు. తోటి మిత్రులు ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తిగత భేదాలు, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అండగా నిలవాలని పేర్కొన్నారు. మిత్రుడి కుటుంబానికి కష్ట సమయంలో భరోసా కల్పించడం తమ బాధ్యతగా భావించి ఈ సాయం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోధుమల మధుసూదన్, కొండేటి సత్యం, మేకల శ్రీనివాస్ యాదవ్, సిలివేరు వేణు యాదవ్, చిదిరాల కేదారి, వడ్లకొండ వేణుగోపాల్, దాసరి బిక్షపతి, రెడ్డిమల్ల ప్రవీణ్, కోమాండ్ల వెంగల్‌రావు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీకి వర్ధన్నపేట కాంగ్రెస్ నేతలు



వరంగల్/వర్ధన్నపేట, అక్టోబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వం నుంచి వచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఢిల్లీకి పయనమయ్యారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుల్ల రవి ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి వెళ్లారు.ఈ పర్యటనలో వర్ధన్నపేట సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు దుబ్బ అంజయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాడి రాజు, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, ల్యాబర్తి ఉపసర్పంచ్ సంకినేని గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్లు మధ్యలో డివైడర్ లు ఇబ్బందికర పరిస్థితి లో వాహన చోదకులు





నిత్యం నిఘా, శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 : చందా నగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ కాలనీ లో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టకుండా ఏర్పాటు చేసిన డివైడర్ల వల్ల వాహన చోదకులకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ బస్సుల రద్దీ తో పాటు సామాన్యులు, ఉద్యోగులు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోయి ఇక్కట్లు పడుతున్నారు. ముందు చూపు లేకుండా రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టకుండా ఇలాంటి డివైడర్లు నిర్మాణం చేయడం ద్వారా ప్రమాదాలకు ప్రజలు గురవుతుండడం పట్ల పౌర సమాజం, ప్రజా సంఘాలు తమ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇంకో వైపు కృషి నగర్ లో నిత్యం కాలనీల ప్రజలు, స్కూల్ బస్సులు ప్రయాణించే రోడ్డు పై ప్రభుత్వ భూమికి ప్రహరీ గోడలు నిర్మిస్తూ కంకర, డస్ట్, గనెట్ రాళ్ళు రోడ్డు పై వేసి పనులు ఆపేసి తీవ్ర ట్రాఫిక్ జామ్ కి కారణం అవుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కి ఇదీ పరాకాష్ట అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన ముందు చూపు తో రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టకుండా డివైడర్ లు నిర్మించే పనిని మానుకోవాలని, అలాగే కృషి నగర్ కాలనీలో రోడ్డు పై వేసి ఉన్న కంకర రాళ్లు, గనెట్, డస్ట్ లను పక్కకి వేసి రోడ్ పై ప్రయాణించే వారికి ఇబ్బందులని తప్పించాలని స్థానికులు తెలిపారు.